# సాహితీ స్రవంతి

జనవరి-మార్చి, 2010 సి.పి. బ్రౌన్ అకాడమీ రూ॥ 20



**ఈ సంచికలో...**


- త్యాగరాజస్వామి : కల్లూరి వీరభద్రశాస్త్రి
- కాళిదాస కళామందిరము : హనుమదింద్రగంటి
- బూట్‌పాలిష్ (కథ) : దేవులపల్లి కృష్ణశాస్త్రి
- దళితనేటివిటీయే...డా॥ కొలకలూరి మధుజ్యోతి
- ముఖాముఖీ : ఆచార్య రవ్వా శ్రీహరిగారితో
- కాలము : ధూళిపాళ అర్క సోమయాజి

# సి.పి. బ్రౌన్ అకాడమీ

తెలుగుభాష మరియు సంస్కృతీ వికాసాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో సి.పి. బ్రౌన్ అకాడమీ అనే ప్రజాహిత సంస్థను హైదరాబాద్‌కు చెందిన ఆల్ఫా ఫౌండేషన్ అనే రిజిస్టర్డ్ ఛారిటబుల్ సంస్థ వారు **2007**లో స్థాపించారు.

అకాడమీ ముఖ్య కార్యక్రమాలు :

- తెలుగు వారి పిల్లలకు తమ భాష, సాహిత్య, సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని తెలియజెప్పి, వారు తెలుగు భాషాజ్ఞానం పెంచుకొనేందుకు సులభమయిన సరళమయిన బోధనాప్రణాళికలు ఏర్పరచడం.
- తెలుగులో మంచి సాహిత్యాన్ని అందించగల రచయితలను ప్రోత్సహించటం.
- తెలుగు భాషలో ఉన్న పుస్తకాలను, పత్రికలనూ, పరిశోధన గ్రంథాలనూ సేకరించి 'డిజిటైజ్' చేయటం, ఒక బృహద్గ్రంథాలయం ఏర్పరచి, తెలుగు వారందరికీ అందుబాటులోకి తేవటం.
- ప్రతి సంవత్సరం తెలుగు సాహిత్యం లేక భాషకు తమ జీవిత కాలంలో ఎనలేని సేవ చేసిన ప్రముఖులను "తెలుగు భారతి పురస్కారం" (రెండున్నర లక్షల రూపాయల నగదు బహుమతి మరియు సన్మాన పత్రం)తో సత్కరించడం.

అకాడమీ ఆశయ సాధనలో సహకరించేందుకు, ప్రముఖ సాహితీవేత్తలు సభ్యులుగా ఒక సలహా మండలి కూడా ఏర్పరచటమయినది.

**104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నెం. 200, ద్వారకాపురి కాలనీ,**
**పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. ఫోన్ : 040-23423188**
**email :** info@cpbrownacademy.org **website :**www. cpbrownacademy.org

# సాహితీ స్రవంతి

సాహిత్య పత్రిక

సంపుటి : 2 సంచిక : 1

జనవరి - మార్చి, 2010

గౌరవసంపాదకులు
ఎ. మంజులత

అతిథిసంపాదకులు
శ్రీ శ్రీరమణ



## సలహా మండలి

ఆచార్య చేకూరి రామారావు
ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య
డా॥ అక్కిరాజు రమాపతిరావు
ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి
శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి
ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి
శ్రీ మల్లాది హనుమంతరావు



## చందా

❖ విడి ప్రతి :రూ. 20 / US $ 6

❖ సంవత్సర చందా :రూ. 80 / US $ 20

చందా చెక్/డిడి ద్వారా పంపవచ్చు. చిరునామా: సి.పి. బ్రౌన్ అకాడమీ, 104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నెం. 200, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ – 500 082. ఫోన్ : 040–23423188

Edited, printed and published by
H. Sitaram on behalf of
The Alpha Foundation,
C.P. Brown Academy, 104, Nirmal Towers,
Megacity No. 200, Dwarakapuri Colony,
Punjagutta, Hyderabad-500 082, India.
Printed at ICIT Software Centre Private Ltd.
Plot No. 165 & 166(P), Phase-V, IDA,
Jeedimetla, Hyderabad - 500055, India.


# సంపాదకీయం

ఈ సాహితీస్రవంతి సంచికకి ఒక ప్రత్యేకత వుంది. సంక్రాంతి పర్వానికి ఉగాది వుత్సవానికి నడుమ అక్షరసేతువుగా మీ ముందుకు వచ్చింది. సమస్త జీవకోటికి తేజస్సుని ఓజస్సుని అందించే సూర్యుడు మకరరాశిలో ప్రవేశించి, ఉత్తరాయణానికి నాంది పలికే సందర్భం సంకురాత్రి. ఏడాది పొడుగునా చేసిన శ్రమకు ప్రతిఫలంగా కొత్తపంటలు చేతికి అందే శుభతరుణం. రైతులు ఆనందోత్సాహాలతో, వారిళ్ల బంగారు పంటలతో కళకళలాడుతూ వుంటాయి. రంగవల్లులతో ముంగిళ్లు మెరిసిపోతూ వుంటాయి. పెరటిలో ఆనూపంగా అల్లుకుని పచ్చని పూలతో మంచుకి తడిసిన గుమ్మడిపాదు ప్రకృతి దిద్దిన చుక్కల ముగ్గులా శోభిస్తూ వుంటుంది.

నెలరోజులు ముందుగానే పౌష్యలక్ష్మి తన వైభవాలను ప్రదర్శించడం ప్రారంభిస్తుంది. మార్గశిరమాసం మధ్యనుంచి పుష్యమాసం నడిమిదాకా సాగే యీ నెలని ధనుర్మాసమని, పండుగనెల అనీ కూడా పిలుస్తారు. ముగ్గులతో నేలతల్లిని ఆరాధించే సంక్రాంతి నెల మకర సంక్రమణందాకా సాగుతుంది. ఈ నెలరోజులూ గ్రామసీమలు అనేకరకాల జానపద కళాకారులతో సందడిగా వుంటాయి. హరిసంకీర్తనతో తలపై అక్షయపాత్ర బుజాన తంబుర ధరించి ప్రతి గుమ్మంలోనూ భిక్ష అందుకునే సాతాని జియ్యరు కేవలం ధనుర్మాసంలోనే గ్రామ సంకీర్తన చేస్తాడు. డమరుకం వాయిస్తూ, "అంబపలుకు జగదాంబ పలుకు..." అంటూ శుభం పలుకుతూ బుడబుక్కలవారు కొత్తధాన్యాన్ని పాతవస్త్రాలని స్వీకరిస్తారు. అలంకరించిన గంగిరెద్దులతో, ప్రత్యేక మేళంతో బసవన్నలతో తలలు వూపిస్తూ "అయ్యగారికి దణ్ణంపెట్టు, అమ్మగారికి దణ్ణంపెట్టు" అని వాటిని సాగిలపడేలా చేసే దృశ్యం ఒక వినోదం.

హస్తలాఘవంతో వస్తువులను సృష్టిస్తూ, మాయం చేస్తూ అబ్బురపరిచే విప్రవినోదులు ప్రతి గడపలోనూ తమ విద్యను ప్రదర్శిస్తారు.

"శంభోమహాదేవ శంకరశివ" అంటూ అడ్డపట్టెలు ధరించి పెద్దగంటని వాయిస్తూ, ముగ్గుముగ్గులో నిలబడి శంఖం పూరిస్తూ జంగం దేవరులు శివస్తుతులతో దీవెనలు అందించి భిక్ష స్వీకరిస్తారు. తలమీద తట్టతో ఏకతార మీటుకుంటూ, కంచి కామాక్షిని మధుర మీనాక్షిని బెజవాడ కనకదుర్గని స్మరిస్తూ సోదమ్మి వస్తుంది. జరిగింది జరిగేది జరగబోయేది చెబుతానని చాటలో బియ్యం పోయిస్తుంది సోదమ్మి. అమ్మలక్కలందరికీ ఆమె మాటలు ఒక చోద్యం. ఊరి వృత్తి పనివారంతా వుల్లాసంగా వెళ్తుంటారు. మరోవైపు భోగిమంటలు, అల్లుళ్ల ఆడపడుచుల రాకలు, తలంటిస్నానాలు సందళ్లకి కొత్త సందడిని కలుపుతాయి. కొత్త వరికంకెల గుత్తులను చుట్టుముట్టి కిచకిచలతో ధాన్యపు గింజల్ని తినే రకరకాల పిట్టల ఆత్రం చూపరులకి ఒక వేడుక. బంతిపూల తోరణాలు తెలుగువారి ఆనవాలు.

ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించే వేళ దానధర్మాలతో ముఖ్యంగా కూష్మాండ దానంతో పితృదేవతలను స్మరించి, ఆరాధించడం మన సనాతన సాంప్రదాయం. భోగిపళ్ల పేరంటాలు, బొమ్మల కొలువుల పేరంటాలు వూరంతా సంక్రాంతి కళని వూరేగిస్తాయి. శనగల వాయనాలు, చెరుకుగడల తియ్యందనాలు తెలుగుదనాన్ని, తెలుగుభాషని మనసుకి తెస్తాయి. చెప్పాలంటే పెద్దజాబితా యింకా మిగిలేవుంది. ఇప్పుడు యివన్నీ లేవు. కాని మొన్నమొన్నటి జ్ఞాపకాలు యింకా పచ్చిపచ్చిగా పచ్చగా మనందరి మనసుల్లో వున్నాయి. ఒక్క మాట నిజం. ఈ జానపద కళారూపాలు వారి భాషలు యాసలు కనుమరుగు అవడంతో ఎన్నో అచ్చతెలుగు పలుకులు హరించిపోయాయి. పిట్టల దొర గడగడా తెలుగులో ఎన్ని బడాయి కబుర్లు చెప్పేవాడు!

విరోధి కొంతవరకు పేరును సార్థకం చేసుకుందనే అనుకోవాలి. రానున్న వత్సరం పేరుకి వికృతి అయినా ప్రకృతిలాగానే ప్రజాకోటిని చల్లగా చూస్తుందని ఆశిద్దాం. రెండు మహాపర్వాలను వెంట తెస్తున్న సాహితీ స్రవంతి జనావళికి శుభం పలుకుతూంది.

**అతిథిసంపాదకులు**

**సాహితీ స్రవంతి**

# విషయసూచిక................


- సంపాదకీయం
- లేఖాస్రవంతి 6
- త్యాగరాజస్వామి : కల్లూరి వీరభద్రశాస్త్రి 7
- కాళిదాస కళామందిరము : ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 12
- చార్లెస్ ఫిలిప్‌బ్రౌన్ జీవితం-తెలుగు సాహిత్యం : ఆచార్య జి. కృపాచారి 17
- దళితనేటివిటీయే దళిత కవిత్వ సౌందర్యతత్త్వం : డా॥ కొలకలూరి మధుజ్యోతి 20
- బూట్‌పాలిష్ (అలనాటి కథ) : దేవులపల్లి కృష్ణశాస్త్రి 24
- ప్రాకృతం-గాథలు, హాలుడు -సప్తశతి : ఇంద్రగంటి శ్రీకాంతశర్మ 27
- శ్రీ వేటూరి వారి లేఖలు-విశేషాలు : ఆచార్య నాయని కృష్ణకుమారి 34
- శ్రీ స్థానం నరసింహారావు : వేలూరు శివరామశాస్త్రి 38
- సూరి 'క్రియా ఉపజ్ఞ' : ఆచార్య డి. కృష్ణకుమారి 40
- ఆచార్య రవ్వా శ్రీహరిగారితో ముఖాముఖి : డి. సుజాతాదేవి 44
- మొనాలిసా చిరునవ్వులో... (కొత్త కవిత) : శీలా సుభద్రాదేవి 51
- విఠ్ఠల కీర్తనలు అన్నమయ్యవా? : రవికృష్ణ 52
- ఒకనాడైనా సుఖపడ్డానా ! (కొత్తకథ) : డా॥ అవసరాల రామకృష్ణారావు 60
- కాలము : ధూళిపాళ అర్క సోమయాజి 63
- బహుమతి పద్యాలు 68
- నాక్కొంచెం నమ్మకమివ్వు (అలనాటి కవిత) : ఆలూరి బైరాగి 73
- సచిత్ర నివేదిక : పుస్తక ప్రదర్శనలు 74
- పుస్తక సమీక్ష 78





'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమీ వాటితో ఏకీభవించనవసరం లేదు.


**సాహితీ స్రవంతి**
సి.పి. బ్రౌన్ అకాడమీ, ది ఆల్ఫా ఫౌండేషన్,
104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ-200, ద్వారకాపురి కాలనీ,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. (ఇండియా)